ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శుక్రవారం 23-1-2026 పేజీలు : 10



# బల్దియాల్లో 'సోషల్' వార్

- ఓటర్లను ఆకట్టుకునేలా పోస్టులు
- సోషల్ మీడియా గ్రూపుల ఏర్పాట్లలో ఆశావహులు
- టికెట్లు ఖరారు కాకున్నా సోషల్ ప్రచారం షురూ

వరంగల్, జనవరి 22 :

మున్సిపల్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. షెడ్యూల్ రానున్న నేపథ్యంలో పోటీకి సిద్ధమైన ఆశావహులు వార్డుల్లో ప్రచారాలు మొదలుపెట్టారు. మరోవైపు మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేందుకు ఆశావహులు ఖర్చు లేకుండా ఉపయోగపడే సోషల్ మీడియాను ఒక అస్త్రంగా మలుచుకునే ప్రయత్నం మొదలుపెట్టారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలో సోషల్? మీడియా వార్ మొదలైంది. వార్డుల్లో పార్టీ గ్రూపులతో పాటు యువజన, ఆధ్యాత్మిక, కులసంఘాల వారీగా గ్రూపుల ఏర్పాటు చేశారు. వాట్సాప్ ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లను వేదికలుగా మలుచుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అభ్యర్థుల ఖరారు ప్రక్రియతో పాటు వార్డుల వారీగా సోషల్ మీడియా ఇన్‌చార్జీలను నియమిస్తున్నారు. పోటీకి సిద్ధమైన అభ్యర్థులు కూడా స్వయంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వారిని ఎంపిక చేసుకొని బాధ్యతలను అప్పగిస్తున్నారు. బీఆర్ఎస్ తమ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై పోస్టులు పెడుతున్నారు. కాంగ్రెస్ అదే స్థాయిలో పోస్టులు పెడుతుండటంతో చర్చనీయంగా మారుతోంది.



# ప్రజాప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం
- గోదావరి జలాలను ములుగులోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు
- పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):
రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మిగతా 8లో...



# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలి

6లో...

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జనవరి 22 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందినతన క్లాసుమేట్ అయిన ఎండీ యూసఫ్ కూతురు రేష్మా – షరీఫ్ ల వివాహం గురువారం వర్ధన్నపేట ఏ బి ఎస్ గార్డెన్స్ లో జరుపగగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర?ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, ఐత రామ్ చందర్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రవి, తన క్లాసుమేట్ లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన ఇండిపెండెంట్ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి బొమ్మెర నరేందర్

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి**

**చెన్నారావుపేట జనవరి 22 (ప్రజా జ్యోతి)ః** చెన్నారావుపేట మండలం ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బొమ్మెర నరేందర్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసారు...గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నామని వారు అన్నారు..ఆయన తో పాటు 30 కుటుంబాలు పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారు పేర్కొన్నారు.. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ క్లస్టర్ ఇంచార్జ్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమీనాబాద్ ఉప సర్పంచ్ బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వార్డు సభ్యుడు వట్టే తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, మేడిపెల్లి అశోక్,వార్డు మెంబెర్స్ సమ్మెట భిక్షపతి,వట్టే రవికిరణ్ రెడ్డి, కుక్కల సాంబరాజు, మహేందర్ రెడ్డి,స్వామి,పులి సారయ్య సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..



# ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**దేవరుప్పుల జనవరి 22 (ప్రజాజ్యోతి):-** సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్, డైరీని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా గురువారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో దినపత్రికలు విశేష కృషి చేస్తున్నాయి అని ప్రశంసించారు. నిష్పక్షపాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవాలన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ పురుషోత్తం, జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేల్పూజు నవీన్ చారి, దేవరుప్పుల మండల రిపోర్టర్ భాషిపాక ఎల్లేష్, లింగాల ఘనపూర్ మండల రిపోర్టర్ గన్ను కార్తీక్, బచ్చన్నపేట మండల రిపోర్టర్ అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు

**రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన**

**ఎ సి పి అంబటి నరసయ్య**

**రాయపర్తి జనవరి 22 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈనెల 13 నుండి 24వ తేదీ వరకు రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ శ్రీనివాస్ రావు పాల్గొని మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు,హెల్మెట్ వినియోగం, సీట్?బెల్ట్ తప్పనిసరి గా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని వంటి రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పార్థివ దేహానికి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న కొండేటి




**వర్ధన్నపేట జనవరి 22, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట మండల కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన ఐత కొమురయ్య సతీమణి ఐత కొమురమ్మ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ గురువారం వారి అంతిమయాత్రలో పాల్గొని పార్థివదేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శోకసంతప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐత రవికుమార్, కొండేటి సుధాకర్, ఐత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు.

# ఆల్టిట్యూడ్ హైస్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**ఎల్కతుర్తి, జనవరి 22 (ప్రజా జ్యోతి)ః** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆల్టిట్యూడ్ హైస్కూల్?లో స్పోర్ట్స్ మీట్?ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల క్రీడా ప్రదర్శనలు, వ్యాయామ విన్యాసాలు, పాటలతో అలరించారు. క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ స్పోర్ట్స్ మీట్ మూడు రోజుల పాటు కొనసాగనుందని, ఈ సందర్భంగా అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, లాంగ్ జంప్, షార్ట్ పుట్ తదితర వివిధ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్పూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. క్రీడల వల్ల పిల్లలకు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. గెలుపోటములు సహజమేనని, అయితే పోటీతత్వం పెరగడం ద్వారా విద్యార్థులు జీవితంలో ముందుకు సాగేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, లావణ్య, శ్వేత, మమత, సురేష్, ఆశా బేగం, కిషోర్, కృష్ణ, కవిత, గీత, స్వప్న, శ్రావణి, కావ్య, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# వనదేవతలను దర్శించుకున్న టిఆర్పీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు రాష్ట్ర కమిటి దర్శించుకున్నారు. అడవి తల్లి ఒడిలో,జంపన్న వాగు ఒడ్డున వెలసిన సమ్మక్క-- సారలమ్మ వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అడవిబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపాలైన సమ్మక్క-- సారలమ్మ తల్లులను దర్శించుకోవడం గర్వకారణమని మల్లన్న తెలిపారు.అనంతరం సంప్రదాయ రీతిలో ఎత్తు బంగారం సమర్పించి తల్లుల ఆశీర్వాదం పొందారు. మేడారం జాతర గిరిజనుల సంస్కృతీ సాంప్రదాయాలు, ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే ములుగు జిల్లా పరిధిలో ఉన్న కొన్ని గిరిజన గూడాలను సందర్శించి వారి స్థితిగతులను తెలుసుకొని వారి జీవనశైలి ఎలా ఉందో వారితో మాట్లాడి తెలుసు కున్నారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు సుదగాని హరిశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరికలు


## -రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జనవరి 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీలోని 1వ వార్డు మాధన్నపేటలో కేంద్ర ప్రభుత్వ పతకాలకు ఆకర్షితులై పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన దొంతరబోయిన రమేష్ ఆధ్వర్యంలో మాధన్నపేట నుండి 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీ లోకి చేరడం జరిగింది ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు ప్రజలందరూ కూడా గత 12 సంవత్సరాలుగా ప్రియతమ దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై కాషాయ పార్టీ కండువా కప్పుకొని భారతీయ జనతా పార్టీ లోకి చేరడం జరిగింది. మాధన్నపేటలో పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికలో, డంపింగ్ యార్డ్, సి.సి రోడ్లు, విధి దీపాలు, రైతు వేదిక, ఉజ్వల పథకం కింద ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ అనేక రకాల పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాల అభివృధి కోసం కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని చూసి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని తెలియచేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేయలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రా రెడ్డి, రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు




కుంభం కోమల్ రెడ్డి, సుంకరి రవీందర్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ భాష బోయిన రాజు, మండల నాయకులు జరుపుల వీర్రాన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, నూనె రంజిత్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, గంధం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్ర బాబు, ఠాకూర్ విజయ్ సింగ్, వరంగటి రాజు కుమార్, కార్యదర్శులు చేను నరేష్, అశోక్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అల్లం నిఖిల్ పటేల్, పుప్పాల కళ్యాణ్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి సమక్షంలో భారీ చేరికలు



**నర్సంపేట జనవరి 22 (ప్రజా జ్యోతి):** నర్సంపేట వరుస చేరికలతో రాబోయే నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.నర్సంపేట మున్సిపాలిటీ 22వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు అర్షులై పులిగిల్ల భాస్కర్ ఆధ్వర్యంలో సుమారుగా 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో ప్రజా బాట



**చెన్నారావుపేట జనవరి 22 (ప్రజా జ్యోతి):** చెన్నరావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు..ప్రజా బాటలో బాగంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించే విధంగా ప్రజా బాట కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను గుర్తించారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సిద్దన రమేష్ గ్రామ సర్పంచ్ దారా రంజిత్ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ అధికారులు డి ఈ తిరుపతి ఏఈ సంపత్ ఎస్ ఎల్ ఐ కొమ్మాలు లైన్స్మెక్టర్ వెంకన్న ఏ ఎల్ ఎం హేమంత్ కుమార్ అన్మాడ్ రాజు రవి మాజీ సర్పంచ్ బాలరాజు వార్డు సభ్యులు మురహరి శంకర్ అబ్బయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


## రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య

**నర్సంపేట జనవరి 22 (ప్రజా జ్యోతి):** నర్సంపేట రజకులను ఎస్సీ జాబితాలు చేర్చాలి వంట వార్పుతో విజయం సాధిస్తాం స నర్సంపేట పట్టణములో 22 జనవరి 2026 గురువారం రోజున తెలంగాణ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సమితి అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య రజక కుల బాంధవుల సమక్షంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా డాక్టర్ పొనుగోటి గోపాల్ పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ప్రభుత్వం శాఖాపరమైన అన్నిచర్యలు చేపట్టాలి,18 రాష్ట్రాలలో చేర్చిన విధంగా తెలంగాణలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి, రజక ఫెడరేషన్ కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి రజక వృత్తిదారులకు ఉన్న అన్ని ప్రభుత్వ జీవోలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల ద్వారా పూర్తిగా అమలయ్యేలా చూడాలి, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారుడికి 4000 రూపాయల పింఛన్ మంజూరు చేయాలి దోబీ ఘాట్ల పరిరక్షణ మౌలిక వసతుల కల్పన నూతన కేటాయింపులు ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టాపించాలి రాష్ట్రంలో ప్రస్తుతం రజక వృత్తిదారులకు కొనసాగుతున్న 250 యూనిట్ల ఉచిత కరెంటును 500 యూనిట్లకు పెంచాలి మేజర్ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు జిల్లా మండలాల కేంద్రాల్లో రజక సంక్షేమ భవన్ లు నిర్మించాలి రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చేసుకున్న రజక సొసైటీలకు ఒక్కొక్క దానికి 30 లక్షలు చొప్పున సబ్సిడీ రుణాలు ఖాతాల్లో జమ చేయాలి వారికి గత ప్రభుత్వం మాట ఇచ్చి తప్పి నా దోరనిలో ఈ ప్రభుత్వం ఉండకూడదు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పొనుగోటి గోపాల్ మామిడాల నరసయ్య రాయరాకుల శ్రీనివాస్ సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ మునుకుంట్ల రాంబాబు ఉప్పుల శ్రీను మాదాసి శీను రాయరాకుల సందీప్ వినీత్ తదితర కుల బంధువులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ ప్రారంభోత్సవం

- బాల వికాస సంస్థ సహకారంతో ఏర్పాటు- నిధులు సమకూర్చిన కెనడా విద్యార్థులు
- స్ఫూర్తిదాయకమని అతిథుల ప్రశంస



**వరంగల్ సిటీ, జనవరి 22(ప్రజాజ్యోతి):** నగరంలోని కరీమాబాద్?లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనడా నుండి విచ్చేసిన బెటికా డ్యూరోచర్ (ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్), శోభ (సోఫర్ డైరెక్టర్) పాల్గొని గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఈ గ్రంథాలయ ఏర్పాటు వెనుక ఉన్న ఒక అద్భుతమైన స్ఫూర్తి గాథను వివరించారు. కెనడాలోని సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ పాఠశాల విద్యార్థులు తాము చదువుకుంటూనే, చిన్న చిన్న పనులు చేసి సంపాదించిన నగదును పొదుపు చేసి, ఆ విరాళాలను కరీమాబాద్ పాఠశాలలో గ్రంథాలయ స్థాపన కోసం అందించినట్లు తెలిపారు. తమ తోటి విద్యార్థుల జ్ఞాన సముపార్జన కోసం వారు చూపిన ఈ చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ మాధవి మాట్లాడుతూ బాల వికాస సంస్థ వారు తమ పాఠశాలను గుర్తించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇది విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. లైబ్రరీ ఇంచార్జ్ బండారి గంగాధర్ తిలక్ ఎస్.ఏ (తెలుగు) మాట్లాడుతూ పాఠశాలలో మంచి మౌలిక వసతులు ఎన్ని ఉన్నా, విద్యార్థుల్లో నైతిక విలువలు, విజ్ఞానం, పెంపొందించడానికి పుస్తకాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ గ్రంథాలయం విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస సంస్థ వరంగల్ మేనేజర్ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయంలో వివిధ రకాల విజ్ఞానదాయకమైన పుస్తకాలను చూసి విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# అంగన్వాడి కేంద్రానికి స్థలం కేటాయించాలని మంత్రి సీతక్కకు సర్పంచ్ సరిత వినతి



కాళేశ్వరం జనవరి 21:(ప్రజా జ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా సర్పంచుల శిక్షణ కేంద్రం వద్ద మద్దులపల్లి గ్రామ సర్పంచ్ సరిత గురువారం మంత్రివర్యులు సీతక్కకు వినతిపత్రం అందజేశారు.మద్దులపల్లి గ్రామానికి అంగన్వాడి కేంద్రం మంజూరైందని, అయితే సరైన స్థలం లేకపోవడంతో భవన నిర్మాణం జరగడం లేదని ఆమె మంత్రికి వివరించారు. అంగన్వాడి కేంద్ర భవనం నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం ద్వారా కోరారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్కను సర్పంచ్ సరిత శాలువాతో సన్మానించారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన కొండూరు సర్పంచ్




**రాయపర్తి, జనవరి 22 ప్రజా జ్యోతిః** మండలంలోని కొండూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం సీఎం కప్ గ్రామీణ స్థాయి క్రీడా పోటీలను ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ రాయిని యాకన్న పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సీఎం కప్ క్రీడా పోటీలలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, గ్రామీణ క్రీడాకారులు మండల స్థాయి ,జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యూసుఫ్ ఖాన్, వార్డు మెంబర్లు ప్రకాష్, పెండ్లి రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రాంరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్, బోజనాయక్,, స్వామి, శివకృష్ణ, రాజు, శ్రీదేవి, అనితారాణి, ఉషారాణి, రమ, ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, యూత్ క్రీడాకారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట జనవరి 22 (ప్రజా జ్యోతి):** ఖాదర్ పేట్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కేషపాక మల్లి కాంబ కుటుంబానికి ఏఐసీసీ సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఖాదర్ పేట్ గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్,ఉప సర్పంచ్ చాపల మధుకర్ వార్డు సభ్యులు అరిగెల రాజేష్ పెండ్లి ఐలయ్య వడ్డే లతా రమేష్ కూస కోమల వర్కింగ్ ప్రెసిడెంట్ పెంతల రాజు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పెండ్లి రాజేందర్ మేడిద అశోక్ గూడా రమణారెడ్డి రవి పెండ్లి మల్లయ్య కుశ రామ్ కుమార్ కుమారస్వామి కేశపాక కొమ్మాలు శ్రీను రవి హరీష్ చింతం సతీష్ పెద్దిరాజు నాగెల్లి సూరయ్య రవి కుస రవి కుస రమేష్ అంజిరెడ్డి కూస కుమార్ కూస శ్రీనివాస్ కేశపాక విజేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 22,** మండలం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ,(యు, ఎఫ్) క్యాలెండర్ ను తాసిల్దార్ ఇమామ్ బాబా షేక్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం లాగా పనిచేస్తుందని ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ మండల కన్వీనర్ ఏలేటి రామ్ రెడ్డి గుర్రపు,శ్రీధర్ సత్యనారాయణ ,రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# కోతుల బెడదకు చెక్ సర్పంచ్ వినూత్న ఆలోచన



**వర్ధన్నపేట జనవరి 22, ప్రజా జ్యోతి ః**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో కోతుల బెడద రోజురోజుకీ తీవ్రతరమవుతోందని, కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు గ్రామస్తులపై దాడులు చేయడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని గ్రామపంచాయతీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి.ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య వినూత్న ఆలోచనతో సమస్యకు పరిష్కారం చూపారు. పంచాయతీ సిబ్బందితో చింపాంజీ వేషాలు ధరింపజేసి, గ్రామంలో తిరుగుతూ కోతులను భయపెట్టే చర్యలు చేపట్టారు. ఈ ప్రత్యేక ప్రయత్నం ఫలితంగా కోతుల బెడద కొంతమేర తగ్గుముఖం పట్టింది.సర్పంచ్ తీసుకున్న ఈ వినూత్న చర్యతో గ్రామస్తులు ఊరట పొందుతున్నారు. ప్రజల సమస్యలపై సత్వర స్పందనతో పాటు కొత్త ఆలోచనలతో పరిష్కారాలు చూపుతున్న సర్పంచ్?ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

## ప్రిన్సిపల్ సరిత

**రాయపర్తి జనవరి 22 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకులాలో ఉచిత భోజన వసతి తోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రాయపర్తి గురుకుల పాఠశాల /కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత అన్నారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష పై ప్రజలకు అవగాహనను కల్పించేందుకు, ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 25వ తేదీ వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గురుకులాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఉచిత, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాలలో అన్ని వసతులను కల్పిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని దీనిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కోరారు.



## అప్పయ్యపల్లి లో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 22:** గణపురం మండలంలోని అప్పయ్యపల్లి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను స్థానిక సర్పంచ్ ఎలుక పెళ్లి రమేష్ ఉప సర్పంచ్ కనపర్తి వినయ్ కుమార్ లు గురువారం ప్రారంభించారు. రైతుల పంట పొలాలకు వెళ్లే కాలువను ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలకు నీరు వెళ్ళేటట్టు కాలువలో ఉన్న చెట్లను మట్టిని తొలగించి రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఏ రాజశ్రీ పంచాయతీ కార్యదర్శి చంద్రగిరి రాకేష్ వార్డ్ మెంబర్ ఎలుక పెళ్లి సంధ్య నవీన్ కారోబార్ రైతులు కూలీలు పాల్గొన్నారు.

## గణపురం నుండి మేడారం జాతరకు 40 ఆర్టీసీ బస్సులు


**పరకాల డిఎం రాంప్రసాద్**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 22:** మేడారం సమ్మక్క - సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్ తెలిపారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో గణపురం సంత నుండి ఏర్పాటు చేయనున్న తాత్కాలిక షెల్టర్ నుండి ఈనెల 27 నుండి 30 తేది వరకు మేడారం వరకు 40 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని డిపో మేనేజర్ జి. రాంప్రసాద్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఈ బస్సులు మేడారం అమ్మవారి గద్దెల వరకు నడుస్తాయన్నారు. టిక్కెట్టుధర పెద్దలకు రూ 200 పిల్లలకు 120 ఈ స్పెషల్ బస్సుల్లో కూడా మహిళలకు మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశాన్ని గణపురం పరిసర ప్రాంతాల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిఎం విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

**చెన్నారావుపేట, జనవరి 22( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట గ్రామానికి చెందిన మహమ్మద్ అయ్యూం కౌసర్ దంపతుల కుమారుడు, బిఆర్ఎస్ యువ నాయకులు మహమ్మద్ వసీం అక్రం దంపతులను, మహమ్మద్ భాష కూతురి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ గఫార్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, జున్నుతుల మహేందర్ రెడ్డి, ములుక సాంబయ్య కవి, కుసుమ నరేందర్, కందకట్ల సాంబయ్య, పింగిలి లక్ష్మారెడ్డి, మూడు రమేష్, ఎర్ల మల్లయ్య, బోడ రవి, తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపల్లిలో శ్రీకాంత్ గౌడ్ ఇంటికి వచ్చిన తీన్మార్ మల్లన్న

**- బిసి జేఏసి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా మల్లంపల్లికి గురువారం ఎమ్మెల్సీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న వచ్చారు.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బిసి జేఏసి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ స్వగృహానికి రాగా మర్యాద పూర్వకంగా కలిసి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు,యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, స్థానిక అభివృద్ధి అంశాలు, ప్రజాస్వామ్య విలువల పరి రక్షణ తదితర విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న తీన్మార్ మల్లన్న ఆలోచనలు, సూచనలు ఎంతో ప్రోత్సాహకంగా ఉన్నాయని ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న నాయకుడిగా తీన్మార్ మల్లన్న సేవలు ఉన్నాయన్నారు. భవిష్యత్ లో ప్రజాసమస్యల పరిష్కారానికి కలిసి పని చేయాలనే ఆకాంక్షను వ్యక్తం చేయడం జరిగింది. ఈ మర్యాదపూర్వక సమావేశం విజయవంతంగా ముగిసిందని తెలిపారు.

## హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

**నగరంపల్లి మీదుగా గుర్రంపేటకు బస్సు సర్వీస్ నడపాలి**




**గణపురం ప్రజాజ్యోతి జనవరి 22 :** గతంలో నడిపిన విధంగా గణపురం హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని గణపురం మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో ఏర్పడక ముందు పరకాల డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసు హనుమకొండ కు వెళ్లి రాత్రి 9 గంటల తర్వాత పరకాల రేగొండ, గాంధీనగర్ మీదుగా గణపురం చేరుకొని ఇక్కడే నైట్ హాల్ట్ చేసి తిరిగి ఉదయం 5 గంటలకు జంగాలపల్లి ములుగు హనుమకొండ మీదుగా హైదరాబాద్ వెళ్ళేది. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయం గణపురం చేరుకొని నైట్ హాల్ట్ బస్సులో వెళ్లేవారు. కొద్దిరోజులపాటు భూపాలపల్లి డిపో నుండి కూడా అప్పటి స్వీకర్ మధుసూదనాచారి చొరవతో ఉదయం వేళ హైదరాబాద్ బస్సు సర్వీసును నడిపించారు. అనంతరం టార్గెట్ రావడంలేదని బస్సును రద్దు చేశారు. పారిశ్రామిక ప్రాంతమైన గణపురం మండల కేంద్రం నుండి కనీసం ఒక్క ఎక్స్ ప్రెస్ ఆర్టీసీ బస్సు కూడా లేకపోవడం పట్ల మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గతంలో పరకాల డిపో నుండి వెళ్తుర్లపల్లి క్రాస్ మీదుగా కొండాపూర్ గుర్రంపేటకు ఆర్డినరీ బస్సు వెళ్ళేది ఆ బస్సునుకూడా రద్దు చేయడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుర్రంపేటకు వెళ్లే బస్సును పునరుద్ధరిస్తూ నగరంపల్లి అప్పయ్యపల్లి మీదుగా కొండాపురం గుర్రంపేట వెళ్లే విధంగా బస్సు సర్వీసును కొనసాగించాలని వాగవతలి గ్రామాల ప్రజలు కోరుతున్నారు. హైదరాబాద్ నైట్ హాల్ట్ బస్సును తిరిగి ఉదయం 5 గంటలకు వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 22 (ప్రజాజ్యోతి) :** సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను , డైరీ ని గురువారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్య దినపత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సూర్య దినపత్రిక విశేష కృషి చేస్తోందని ప్రశంసించారు. నిష్పక్షపాతమైన వార్తలతో ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న సూర్య దినపత్రిక భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ పురుషోత్తం జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చెల్మోజు నవీన్ చారి దేవరుప్పుల మండల రిపోర్టర్ భాషిపాక ఎల్లేష్ లింగాల ఘనపూర్ మండల రిపోర్టర్ గన్ను కార్తీక్ బచ్చన్నపేట మండల రిపోర్టర్ అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోటీలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ట్రాఫిక్ నియమాల గురించి, వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. అనంతరం జడ్పీ బాలికల పాఠశాలలో వ్యాస రచన,క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఫోటో ముద్రణతో కూడిన నోట్ బుక్స్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారులు బారగాడి శ్రీనివాస్,వై. వినోద్‌రెడ్డి,ములుగుజిల్లావిద్యాశాఖఅధికారిసిద్ధార్థరెడ్డి ,సిబ్బంది,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమన్వయంతో పని చేయాలి

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 22 (ప్రజా జ్యోతి):** జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలోని ఇటుక బట్టీలు, కర్మాగారాల లో పని చేస్తున్న వలస కార్మికుల పిల్లలు విద్యకు దూరమవుతున్నారని, కొందరు పిల్లలకు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేక పోతున్నారని పేర్కొన్నారు. అటువంటి పిల్లలను గుర్తించి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలన్నారు. వారు విద్యను అభ్యసించేందుకు భాష అడ్డంకి కాకుండా వారి మాతృ భాషా పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, ఆయా భాషల్లో భోదించగల సిబ్బందిని గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలలను పనిలోకి తీసుకునే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో




జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు, డీఎం హెచ్ ఓ సాంబశివరావు, డీసీపీవో ఉమా, ఏహెచ్?టీయూ ఇన్?స్పెక్టర్ శ్యామ్ సుందర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ వసుధ మరియు సభ్యులు షాహెదా, మధు, సుజాత, రామలీల, లేబర్ అధికారులు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, ఎన్?జీఓ ల కో..ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి పగటి కలలు మానుకోవాలి

**ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు దయాకర్ రావును పిలిచి బట్టలు పెడతాం**

**మున్సిపాలిటీపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే-100 పడకల ఆసుపత్రిపై మాజీ మంత్రివి పచ్చి అబద్ధాలు**

**వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు**

**వర్ధన్నపేట జనవరి 22, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం రోజున వర్ధన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్ రావుపై ధ్వజమెత్తారు. **ఇందిరమ్మ ఇళ్లు – గృహప్రవేశానికి ఆహ్వానం:** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని శేఖర్ రావు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి, ఆ గృహప్రవేశ కార్యక్రమాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లిని ముఖ్య అతిథిగా పిలుస్తామని, ఆయనకు నూతన వస్త్రాలు పెట్టి మరీ కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూపిస్తామని ఎద్దేవా చేశారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నది ఇందిరమ్మ రాజ్యమేనని ఆయనస్పష్టంచేశారు. **ఆసుపత్రిపైఅసత్యప్రచారాలు:** వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి దారి మళ్లుతోందన్న వార్తల్లో ఏమాత్రం సత్యం లేదని, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో భూ కేటాయింపుల్లో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్ది, ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా శాశ్వత ప్రాతిపదికన ఆసుపత్రిని నిర్మిస్తున్నామని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోని ఎర్రబెల్లి, ఇప్పుడు రాజకీయ ఉనికి



కోసం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. **మున్సిపాలిటీపై హస్తం జెండా ఖాయం:** 12 వార్డులకు 12 గెలుస్తామని బీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం కేవలం భ్రమ మాత్రమేనని, వర్ధన్నపేట మున్సిపాలిటీపై ఎగిరేది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ జెండానే అని శేఖర్ రావు ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో జరిగిన అవినీతిని ప్రజలు ఇంకా మర్చిపోలేదని, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ చెంపదెబ్బ తప్పదని హెచ్చరించారు. ఎవరో కొందరు పాత నాయకులకు కండువాలు కప్పినంత మాత్రాన క్షేత్రస్థాయిలో ఉన్న కాంగ్రెస్ బలాన్ని తగ్గించలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, చిటూరి అశోక్ ,అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ,మైస సురేష్ కుమార్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రంగశాయిపేట రామాలయ బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 22(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని రంగశాయిపేట రామాలయం బొడ్రాయి ద్వితీయ సంవత్సరం ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూరిగ్రావ భూలక్ష్మి శ్రీలక్ష్మి దేవత మూలమంత్ర యాగము తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని కొల్లూరి రిషినంద ట్రస్ట్ చైర్మన్ కొల్లూరు యోగానంద దంపతుల ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణులు వెలిదే నరసింహమూర్తి, ప్రభాకర శాస్త్రి, భార్గవ శర్మ, ప్రదీప్ శర్మ, ఫణి కిరణ్, రామాలయ అర్చకులు శ్రీధర చార్యులు పర్యవేక్షణలో యగా కృతువు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు యోగానంద్ స్వరూప దంపతులు,



కొల్లూరు శ్రీనివాస్ జ్యోతి దంపతులు, నాగవల్లి శ్రీ సత్యనారాయణ కొడిపాక మధు, రాంబాబు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో అభివృద్ధి పనులు చేపట్టాలి



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 22 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టరేట్లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్--1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్--2లో రోడ్ల నిర్మాణానికి భూసేకరణకు త్వరిత గతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ బస్ స్టాండ్? పనుల పురోగతి సమీక్షించి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు. పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖిలా వరంగల్ లోని పురావస్తు మ్యూజియం లోని మౌలిక వసతులు, నిర్వహణ, సందర్శకుల సౌకర్యాలపై సమీక్షించి, పురావస్తు శాఖతో సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. పైడిపల్లి ప్రాంతంలోని సుందరికరుణ అంశాలపై కూడా సమీక్షించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లో 5 ఎకరాల స్థలాన్ని కుడా కు అభివృద్ధి నిమిత్తం వెంటనే అప్పగించటకు చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ మేనేజర్ స్వామి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్**

**వర్ధన్నపేట జనవరి 22, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్. నాగరాజు, వరంగల్



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్?లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రవీందర్ రావు, అధికార ప్రతినిధి శేఖర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా ఒక సంస్థ ద్వారా ఇల్లు నిర్మించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. గత పాలకుల మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ప్రజలందరికీ న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా తీసుకుని పనిచేస్తున్నారని, గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ఆయుబ్ తెలిపారు.

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

- దేశ సమగ్రతవిద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు
- ఏఐఎసఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ స్టాలిన్
- అట్టహాసంగా ఎఐఎస్ఎఫ్ ములుగు జిల్లా 2వ మహాసభలు






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ఏసమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక,రాజకీయ,నైతిక, వైజ్ఞానిక,మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్య అని,విద్యను నేటి పాలకులు భ్రష్టుపట్టిస్తున్నారని,సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని ఏఐఎస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్. స్టాలిన్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా 2వ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ముందుగా జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి డివిర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థుల భారీ ప్రదర్శన నిర్వహించారు.మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐఎసఫ్ పతకాన్ని జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్ ఆవిష్కరించారు. అనంతరం నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్ ల అధ్యక్ష వర్గంగా జరిగిన ప్రతినిధుల మహాసభలో ఎన స్టాలిన్ పాల్గొని మాట్లాడారు.దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస?ఫ్ అని అన్నారు. ములుగు జిల్లాలో ఉన్న సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి నిధుల కేటాయింపులు పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించా రు.రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,విద్యాశాఖ మంత్రిని కూడా నియమించ లేని దుస్థితి ఏర్పడిందని అన్నారు.జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకం అని,సమస్యల సుడిగుండం లో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయన్నారు.సర్కార్ పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రశ్నించారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలో ఉన్న ఫీజులను అన్నింటినీ విడుదల చేసి విద్యార్థి లోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలో ఏఐఎస?ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్,జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్,నాయకులు నేరాళ్ల జోసెఫ్,నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్, దుర్గం శివకుమార్,కుమ్మరి రంజిత్,కొండగోర్ల సాయి కుమార్,చెన్నూరి రామ్ చరణ్,జాడి మహేష్, సునార్కని రణధీర్,చీలదేవేందర్,బోడ సాయి,కృష్ణ, రమ్య,సౌజన్య,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజా బాట

**ఏ ఈ కుంట శ్రీధర్**




**రాయపర్తి జనవరి 22 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తి సెక్షన్ కోలన్ పల్లి గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి న ప్రజా ఏ ఈ కుంట శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని ఈ యొక్క కార్యక్రమం ముఖ్యంగా భద్రత పాటించాలని ఎక్కడైనా ప్రమాదకరంగా ఉన్న స్థలంలో మిడిల్ పోలేయడం గాని లూజ్ ఉన్న చోట ఓవర్ లోడ్ ఉన్నచోట అడిషనల్ గా ఇంకో డి టి ఆర్ పెట్టే విధంగా ఏదైనా సమస్య ఉంటే మా యొక్క సిబ్బందికి తెలియపరిచి మీరు భద్రత పాటించాలని ఈ కార్యక్రమంలో భాగంగా జరుగుతుంది. గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు ఎస్ ఎల్ ఐ రవీందర్ రవీందర్‌వ ఏ ఎల్ ఎం సారయ్య రవి, రమేష్ ,ప్రభాకర్ రాజశేఖర్, గ్రామ ప్రజలు వారి యొక్క సమస్యలను విద్యుత్తు అధికారులకు తెలియపరచడం జరిగింది.

## మృతుని చిత్రపటానికి నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్



**వర్ధన్నపేట జనవరి 22, ప్రజా జ్యోతిః**నెక్కొండ మండలం, తోపనపెల్లి గ్రామానికి చెందిన బిక్షం యొక్క పదవ రోజు కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బిక్షం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బిక్షం యొక్క కుమారుడు బొల్లపెల్లి సురేష్ ని పరామర్శించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎం.డి. అక్బర్, వార్డు సభ్యులు ఎం.డి. రషీద్, ఎలికట్టె చిన్న రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికయాల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాసురి శారద లింగం తదితరులు పాల్గొన్నారు.బిక్షం గారి మరణం గ్రామానికి తీరని లోటని పలువురు నాయకులు పేర్కొంటూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రంగశాయిపేటలో ఘనంగా బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు




**వరంగల్ సిటీ, జనవరి 22(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల వేడుకలలో భాగంగా మొదటిరోజు గురువారం భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు, హోమాలు నిర్వహించగా, గ్రామ ప్రజలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాగి బిందెలతో తమ ఇంటినుండి నీరు తెచ్చి బొడ్రాయి విగ్రహాలకు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు. వేడుకల సందర్భంగా నిర్వాహకులు బొడ్రాయి ప్రాంతం మొత్తం పందిళ్లలతో సుందరంగా అలంకరించారు. గ్రామ వేద పండితులు వెలిదే నరసింహ మూర్తి, ప్రభాకర్ శర్మ, భార్గవ్ శర్మ, ప్రదీప్ శాస్త్రి ల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గ్రామంలో శాంతి, సమృద్ధి, సుఖసంతోషాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం ఆర్ వై ఎఫ్ బాధ్యులు మాట్లాడుతూ బొడ్రాయి గ్రామానికి కాపలాదేవతగా భావిస్తారని, ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్, సీనియర్ పాత్రికేయులు శెంకేశి శంకర్ రావు, బిజెపి మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి అర్జున్, బక్కి రంజిత్, ఆరె కార్తిక్, లయన్ శేర్ల అనిల్ కుమార్, డా. సాంబమూర్తి, డా. చంద్రశేఖర్ ఆర్య రాజేశ్వరి, చందా మనోహర్, దామరకొండ కరుణాకర్, మంతెన సునీత, కర్నె రవీందర్, ఆర్ వై ఎఫ్ బాధ్యులు మరియు అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, పిల్లలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బాధితులకు సీఎంఆర్ఫ్ చెక్ అందజేత

**ఖానాపురం/జనవరి 22(ప్రజా జ్యోతి):** ఖానాపురం మండలం మనుబోతుల గడ్డలో గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ కమాలుద్దీన్ ఆధ్వర్యంలో బాధితులు వరికుప్పల సరోజన, ఉప్పలయ్య దంపతులకు మంజూరైన సీఎంఆర?ఫ్ చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కమాలుద్దీన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును లబ్ధిదారుకు అందించామన్నారు. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బయ్యక్కపేట సమ్మక్క సారలమ్మలను దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** రానున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ముందస్తుగా బయ్యక్కపేటలో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క గురువారం అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. మంత్రి సీతక్క వెంట ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,అక్కడి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం**

**- గోదావరి జలాలను ములుగులోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు**

**- పంచాయతీరాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు మండలంలోని జీవంతరావుపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ఇందిరమ్మ ఇల్లు,రూ.5 లక్షలతో నిర్మించిన హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ,రూ.3 కోట్ల 50లక్షలతో నిర్మించిన పిడబ్ల్యూడి ములుగు నుండి గణేష్ పల్లి వయా జీవంతరావుపల్లి వరకు డబుల్ లైన్ రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ ను మంత్రి సీతక్క,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ఆత్మకమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా కొనసాగినప్పటికీ ఒక్క రూపాయి కేటాయించక పోవడంతో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయానని,నేడు ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు.జిల్లాలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తనదని,ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టు నిర్మించినా అప్పటి పాలకులు వారి వారి ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకు పోయారని,నేడు గోదావరి జలాలను నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలకు తరలించి రెండు పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దీనిలో భాగంగా మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో రూ.143 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేసి ములుగు మండలంలోని అన్ని ప్రాంతాలకు నీటిని తరలించే విధంగా ఆమోదం తెలుపడం జరిగిందని,రామప్ప నుండి లక్నవరం సరస్సుకు గోదావరి జలాల తరలించడానికి రూ.35 కోట్లు విడుదలయ్యాయని అన్నారు.మేడారం చేరుకోవడానికి పర్యాటకులు ప్రస్తుతం జంగాలపల్లి మీదుగా రామప్ప చేరుకుంటున్నారని, పర్యాటకులు భక్తులు చుట్టూ తిరిగి వెళ్లకుండా ములుగు నుండి ఇదే రహదారి గుండా రామప్ప వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప సరస్సులో రూ.13 కోట్ల రూపాయలతో ఐలాండ్ నిర్మించి శివుడి విగ్రహాన్ని ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి మేడారం మహ జాతరను పురస్కరించుకొని మహిళా సంఘాలకు చెందిన 560 మందికి ఆర్థికసాయం చేసి వివిధ వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం కల్పించామని,వెనుకబడిన ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని వివరించారు.నాయకుడు అనే ప్రతి వ్యక్తి గెలిచిన ఓటమి చెందిన ప్రజల మధ్య ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాలిబాట నుండి కార్ల వరకు ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాకా

**- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి- పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖ దనసరి అనసూయ సీతక్క అన్నారు.గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధం అవుతున్నారని అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థ ఆధ్వర్యంలో హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోడానికి ఏర్పాటుచేసినకార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని,హన్మకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హన్మకొండకు వెళ్లేందుకుఅతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని,అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి రూ.4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు.గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం గద్దెలపునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధికార్యక్రమాల కోసం రూ.2 వందల 51 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు.నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు.థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది. బుకింగ్ వివరాలు:ఫోన్: 9676320139,85300 04309, 7660939509 వెబ్సైట్: www.helitaxii. com ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పునరంకితం కావాలి

**మూడు చెక్కలపల్లి నూతన పాలకవర్గానికి ఘన సన్మానం**

**పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విన్నపం**

**హెచ్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**నల్లబెల్లి, జనవరి 22( ప్రజా జ్యోతి ):**
గ్రామ సమగ్ర అభివృద్ధితో పాటు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల బలోపేతానికి నూతన పాలకవర్గం కృషి చేయాలని ప్రభుత్వ గిరిజన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కోరారు. గురువారం నాడు మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్, ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూ తో పాటు వార్డు సభ్యులను ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్?ఎం మాట్లాడుతూ.గ్రామ ప్రజాప్రతినిధులు విద్యా సంస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్య రమేష్, ఇస్లావత్ రవీందర్, సపావట్ స్వరూప, బానోతు విజయ, బానోతు ప్రేమ్ కుమార్, లక్ష్మణ్, బానోతు వనిత, సపావట్ యాకూబ్, బానోత్ అరుణ శ్రీను పాల్గొన్నారు. వీరితో పాటు పంచాయతీ కార్యదర్శి సుధాకర్, పీడీ దేవిలాల్, వార్డెన్ స్వరూప, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్ల నిరీక్షణకు తెర బోరింగ్‌కు మోక్షం

**తొమ్మిదో వార్డులో తాగునీటి కష్టాలు దూరం**

**సర్పంచ్, ఉపసర్పంచ్ పర్యవేక్షణలో మరమ్మతులు**

**నల్లబెల్లి, జనవరి 22(ప్రజాజ్యోతిః**
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నూతన పాలకవర్గం పనులు ముమ్మరం చేసింది. నల్లబెల్లి గ్రామ పరిధిలోని 9వ వార్డులో గత రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బోరింగ్?కు ఎట్టకేలకు మోక్షం లభించింది. గురువారం నాడు గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు పర్యవేక్షణలో ఈ బోరింగ్?కు మరమ్మతులు చేపట్టారు.చాలా కాలంగా బోరింగ్ చెడిపోయి ఉండటంతో స్థానిక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన పాలకవర్గం, వెంటనే స్పందించి నిధులు కేటాయించింది. వార్డు మెంబర్ పిట్టల సంధ్యారాణి ప్రవీణ్ సమక్షంలో మెకానిక్ల సాయంతో పైపులు మార్చి, బోరింగ్?ను పునరుద్ధరించారు. దీంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కరోబార్ చక్రపాణి, గ్రామ పంచాయతీ సిబ్బంది



# చీఫ్ ప్లానింగ్ అధికారులతో ఎంపీ డా. కడియం కావ్య సమీక్ష సమావేశం

## పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 8 కోట్ల 30 లక్షలు నిధులు మంజూరు



**హనుమకొండ జనవరి 22(ప్రజా జ్యోతి):** వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గురువారం హనుమకొండ కలెక్టరేట్?లోని ఎంపీ ఛాంబర్?లో చీఫ్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ఎంపీ నిధుల నుండి మొత్తం రూ. 8 కోట్ల 30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇచ్చిన తేదీ నుంచి మూడు నెలల లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో పనులు రద్దు చేయాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఎంపీ నిధుల ద్వారా చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన పురోగతి వివరాలు తప్పనిసరిగా పబ్లిక్ డొమైన్?లో ఉంచాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి టెక్నికల్ సమస్యలు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, ఆరోగ్యం, విద్య వంటి రంగాలతో పాటు ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేసే కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత కాలపరిమితిలోనే పనులు పూర్తయ్యేలా కఠినంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అధికారులు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు, పెండింగ్ ప్రాజెక్టుల స్థితి, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను ఎంపీకి వివరించారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులకుసూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని చీఫ్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ రెడ్డి, చంద్రకళ, కొట్యా నాయక్, బాబురావు, పంచాయతీరాజ్ అధికారులు ఆత్మా రామ్, రమేష్ బాబు, కిషన్, సతీష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారి కిషన్, డిడబ్ల్యుఓ రాజమణి, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరించిన సిఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్






**ఎల్కతుర్తి జనవరి 22 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల పక్షాన నిలబడి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎల్కతుర్తి మండలంలోని పాత్రికేయుల పాత్ర ముందు వరసలో ఉందని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, వంగర ఎస్సై దివ్య అన్నారు. గురువారం స్థానిక సిఐ ఆఫీసులో మరియు పోలీస్ స్టేషన్లో ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం సిఐ పులి రమేష్, ఎస్సై ఏ. ప్రవీణ్ కుమార్ వంగర ఎస్సై గోలిపెల్లి దివ్య మాట్లాడుతూ, పత్రికలు సమాజానికి ముఖ్య భూమిక పోషిస్తున్నాయని ప్రజలకు ప్రభుత్వాలకు ఒక వారధిలా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాతూరి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు శ్రీరామోజు సతీష్ చారి, గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షుడు ఉదయ చందర్, ప్రచార కార్యదర్శి నల్ల రాజిరెడ్డి, కోశాధికారి కందుకూరి మహేష్ చారి, కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ, కార్యవర్గ సభ్యుడు ఎర్రోళ్ల సతీష్,మరియు పోలీస్ సిబ్బంది మల్లేశం, సారంగపాణి, వెంకట్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుప్రియ, దివ్య, లోకిని స్వరూప, తదితరులు పాల్గొన్నారు,

# కేటీఆర్‌కు సిట్ నోటీసులపై తీవ్ర నిరసన

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్



**హసన్‌పర్తి,జనవరి 22(ప్రజాజ్యోతి):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు జారీ చేయడాన్ని బీఆర్ఎస్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్ తీవ్రంగా ఖండించారు. పాలనలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే బీఆర్ఎస్ నేతలపై రాజకీయ కక్షతో చిల్లర చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల మాజీ మంత్రి హరీశ్ రావుకు, ఇప్పుడు కేటీఆర్‌కు నోటీసులు ఇవ్వడం ప్రభుత్వ దృష్టి మళ్లింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉండగా, రాష్ట్రంలో మాత్రం విచారణలు, అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విమర్శించారు. గతంలో పంచాయతీ ఎన్నికల సమయంలో కేటీఆర్‌కు, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేళ హరీశ్ రావు, కేటీఆర్‌లకు నోటీసులు ఇవ్వడం దురదృష్టకర పరిస్థితిగా అభివర్ణించారు. ఆధారాలు లేని కేసులతో కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈ రేసు వంటి అంశాలను తెరపైకి తెచ్చి ఏం సాధించారని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పాలనను పక్కనబెట్టి కక్షసాధింపు రాజకీయాలకు దిగిందని తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే, ప్రభుత్వ ధనం తో ముఖ్యమంత్రి ఆడంబరాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సంక్రాంతి ముగిసినా రైతు భరోసాపై స్పష్టత లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పస లేదని అత్యున్నత న్యాయస్థానాలు స్పష్టం చేసినా, కాంగ్రెస్ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రెండేళ్లుగా దర్యాప్తు జరిగినా ఒక్క ఆధారం కూడా బయటపడలేదని, అధికారులు మారుతున్నా నిజాలు చూపడం లేదని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేస్తూ, కేటీఆర్‌కు ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు ఇవ్వడాన్ని మరోసారి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బండి రజిని కుమార్ తెలిపారు.

# కిశోర బాలికలు, బాలుర కోసం చేపట్టిన స్నేహ కార్యక్రమం పటిష్టంగా అమలు చేయాలి

## వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**హనుమకొండ జనవరి 22 (ప్రజా జ్యోతి):** కిషోర బాలికలు, బాలుర కోసం చేపడుతున్న స్నేహ కార్యక్రమం పటిష్టంగా అమలు చేయడంపై అధికారులు దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో డిఆర్డిఏ సెర్ప్ ఇందిరా మహిళా శక్తి మిషన్ లో భాగంగా స్నేహ కార్యక్రమం నిర్వహణపై జిల్లా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కిషోర బాలికలు, బాలుర కోసం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా 15-18 సంవత్సరాల వయసున్న కిషోర బాలబాలికలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. కిషోర బాలికలు,బాలురకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లోనూ స్నేహ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలో స్నేహ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. బాలబాలికలకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు ఏమేమి కావాలో ముందుగా అధికారులు గుర్తించాలన్నారు. చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్, పోక్సో చట్టాలపై అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్నేహ కార్యక్రమంపై సంవత్సర కాలానికి సంబంధించి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను కిషోర బాలికలు, బాలురకు స్నేహ కార్యక్రమం ద్వారా కలిగే ప్రయోజనాలను, స్నేహ కమిటీల ఏర్పాటు సంబంధించిన వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, డీఊఈవో గోపాల్, జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మెప్మా డీఎంసీ రజిత రాణి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ మదన్ మోహన్ రావు, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డీఆర్డీఏ డీపీఎం పద్మప్రియ, ఇతర అధికారులతో పాటు సర్వోదయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కవిరాజ్, ఇందిర, తరుణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కవిత, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సీఎం కప్ లో పాల్గొనే యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

**ముత్తారం జనవరి, 22(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో నిర్వహించే సీఎం కప్ 2025 మండల స్థాయి క్రీడా పోటీలను ఈనెల 28 నుండి 31 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్థాయి నుండి పాల్గొనాలనుకునే యువకులు ఆన్లైన్లో పేరు నమోదు చేసుకొని పోటీలో పాల్గొనాలని ఎంపీడీవో సురేష్ తెలిపారు.

# నామపూర్ క్లస్టర్ స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతం

**ముస్తాబాద్, జనవరి 22 (ప్రజా జ్యోతి):** నామపూర్ క్లస్టర్ స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి. నామపూర్, గూడూర్, గోపాల్‌పల్లి గ్రామాలకు చెందిన క్రీడాకారులతో గురువారం నామపూర్ జెడ్పిహెచ్ఎస్ మైదానంలో ఈ పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మాదాసు అనిల్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. గ్రామీణ యువతకు క్రీడలు శారీరక, మానసిక బలాన్ని పెంచడంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేస్తాయని ఆయన అన్నారు. ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. విజేతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సీఎం కప్ క్లస్టర్ స్థాయి కమిటీ- నామపూర్ సమర్థవంతంగా నిర్వహించగా, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు కుంట శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.